తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
13 అక్టోబర్ 2025
పేజీలు : 08
Follow :



## అలయ్ బలయ్ నిర్వహించిన అఫ్జల్‌ఖాన్

**శామీర్ పేట్ ( జనంసాక్షి) :**
సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ విజయ దశమి సందర్భంగా శామీర్ పేట్‌లోని హనుమాన్ దేవాలయం వద్ద అందరికి అలయ్ బలయ్ ద్వారా దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. దసరా చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకోవటం జరుగు తుందని చెప్పారు. తెలంగాణలో సోదర భావం జరుపుకోవటం, గంగా జమున కల్చర్ ను మరింత బలోపేతం చేయటం మనకు ఎంతో గర్వకారణమని అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు అన్నారు. హనుమాన్ దేవాలయం వద్ద అఫ్జల్ ఖాన్‌తో పాటు నాయకులు మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపిటిసి విలాసాగరం సుదర్శన్, మైనారిటీ నాయకులు మహ్మద్ ముజీబుద్దీన్, చాంద్ పాషా, నిసార్ అహ్మద్ ఖాన్, మహ్మద్ ఇలియాస్ బాల్ రాజ్, సాయిలు, దూడల నరేష్, పసుపుల నర్సింహా, మేడి భాస్కర్, పవన్ కుమార్ గౌడ్, శివ, సాయి గౌడ్, కుమార్, బోయిని నర్సింగ్, యాదగిరి, అలయ్ బలయ్ ద్వారా దసరా శు భాకాంక్షలు తెలిపారు



## దేవరాంపల్లి చీమల దరి గ్రామాల్లో ఘనంగా దుర్గామాత ఊరేగింపు నిమజ్జనం

**మోమిన్ పేట (జనం సాక్షి)**
మోమిన్ పేట మండల పరిధిలోని దేవరాపల్లి చీమల దరి గ్రామాలలో విజయదశమి పురస్కరించుకుని ప్రతిష్టించిన దుర్గామాత విగ్రహాలను అంగరంగ వైభవంగా మహిళల కోలాటాల మధ్య డిజె డాన్స్ లతో గ్రామాల్లో విధుల గుండా ఊరేగింపు నిర్వహించి సమీపంలోని కుంటలు చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ గీతా మహేందర్ రెడ్డి గోపాల్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి వివిధ పార్టీలకు చెందిన వార్డు సభ్యులు నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా ఎస్సై శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

**తలకొండపల్లి అక్టోబర్ 04(జనంసాక్షి ):** తలకొండపల్లి ఎస్సై.శ్రీకాంత్ జన్మదిన వేడుకలు పోలీస్ స్టేషన్ ఆవరణంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాంపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి కృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై.శ్రీకాంత్,ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించి,కేకును కట్ చేయించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకి కృష్ణ మాట్లాడుతూ..మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఎస్సై.శ్రీకాంత్ ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజలందరితో స్నేహభావంతో మెలిగి ఫ్రెండ్లీ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేశారని కొనియాడారు. ప్రతి గ్రామంలో నేర నియంత్రణకై ప్రజల్లో అవగాహన కల్పించి ప్రజల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నేరాల నియంత్రణకు దోహదపడ్డారని అన్నారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించి మరింత ఉన్నతమైన బాధ్యతలను తన సర్వీస్ లో నిర్వర్తించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాకి లక్ష్మయ్య,యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి, వినోద్, రమేష్, వెంకటేష్, టి.శివ, సురేష్, రాము, హరీష్, కాకి శివ, పర్వతాలు పాల్గొన్నారు.

## ఉప్పరి శేఖర్ సగరకు కాలిఫోర్నియా గౌరవ డాక్టరేట్

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 04 (జనంసాక్షి) :** సీనియర్ జర్నలిస్టు... తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగరకు గౌరవ డాక్టరేట్ బిరుదును ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థి దశ నుంచి అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబివిపి), ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, పాత్రికేయునిగా, సీనియర్ జర్నలిస్ట్ గా రెండున్నర దశాబ్దాల(25 సంవత్సరాల) ప్రయాణంలో ఒక సామాజిక బాధ్యత, క్రియాశీల పాత్రను నిర్వహిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా అద్వితీయ సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూనే మరోవైపు తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన 'బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్' చైర్మన్ గా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు, నిరుపేద విద్యార్థులకు అందించిన సేవలు ఒక గొప్ప ఉన్నత భావాలు కలిగిన వ్యక్తిగా ఉప్పరి శేఖర సగరను తీర్చిదిద్దాయనడంలో అతిశయోక్తి లేదు. తెలంగాణ సగర కులాన్ని వ్యక్తిత్వ ఉనికి కోసం జాగృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా ముందుకు సాగుతున్న తీరు, నిర్వహించిన పాత్ర, చేస్తున్న సేవలను గుర్తించి అమెరికాలోని క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్



ను ప్రధానం చేయడం జరిగింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హెూటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును ఉప్పరి శేఖర సగర అందుకోవడం గమనార్హం. ఈ సందర్భంగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నాయకులు, బీసీ సంఘం నాయకులు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం కొసమెరుపు.



## ఘనంగా మాజీ మంత్రి ఇంద్రారెడ్డి జయంతి వేడుకలు

**మొయినాబాద్ అక్టోబర్ 04 జనం సాక్షి :**
విద్యార్థి దశ నుంచి నాయకత్వ లక్షణాలు పెంచుకుని గ్రామ స్థాయి రాజకీయాల నుంచి రాష్ట్ర రాజకీయాల వరకు ఎదిగిన ఇంద్రారెడ్డి భౌతికం గా ప్రజల మధ్య లేకపోవడం ఈ ప్రాంతానికి తీరని లోటు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి, సీనియర్ నాయకులు కొత్త నర్సింహ్మ రెడ్డి అన్నారు. మాజీ హెూంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి జయంతి వేడుకలను బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించి శనివారం మొయినాబాద్ మున్సిపాలిటి కేంద్రంలో ఉన్న ఇంద్రా రెడ్డి విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు నివాళ్లు అర్పించారు. కార్యమక్రమంలో మాజీ సర్పంచ్లు సుధాకర్యాదవ్,కోట్ల నరోత్తంరెడ్డి, జి మహేందర్రెడ్డి, మాజీ ఎంపీటీసీ కొత్త మాణిక్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎంఏ రావూఫ్, జి జయవంత్, జి వెంకట్రెడ్డి, బాల్రాజ్, సురేందర్ గౌడ్, సత్తిరెడ్డి, రాంచందర్, ఎండీ అలీమ్, నర్సింహ్మరెడ్డి, ఎండీ అమ్లూత్, సాయిలు మన్నే ప్రభాకర్ రెడ్డి సాయి పాల్ రెడ్డి కొత్తపల్లి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని శనివారం నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పవృక్షం అందజేసి దసరా శుభాకాంక్షల తో పాటు అడ్వాన్స్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కె ఎస్ ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

నిజాంపేట్ సెప్టెంబర్ 4( జనం సాక్షి)




దసరా పర్వదిన సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని శనివారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావ్ రాష్ట్ర యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డితో పాటు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దసరా నవరాత్రి వేడుకలను పురస్కరించుకుని దుర్గాదేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉంటుందని, చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.



మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం, కుత్బుల్లాపూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్, బౌరంపేట్ మాజీ సర్పంచ్ మిద్దెల యాది రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ ,ఏ ఏ విజయ్ గౌడ్, వెంకట రెడ్డి .

నిజాంపేట్ సెప్టెంబర్ 4( జనం సాక్షి)